## 24 గంటల కరెంట్‌తో సాగు పండుగైంది..



శాయంపేట, నవంబర్ 27 : సీఎం కేసీఆర్ చొరవతో 24 గంటల కరెంట్‌తో రాష్ట్రంలో సాగు పండుగైంది. ఇంతకు ముందు రైతులకు కరెంటు అందక చుక్కలు కనిపించేవి. ఎలాంటి ఇబ్బంది లేకుండా పగలు ఏ టైమ్‌కైనా పోయి మోటర్లు వేసుకుంటున్నరు. నీళ్లు పారించుకుంటున్నరు. దీంతో వరి, పత్తితో పాటు అన్ని పంటలు మంచిగ సాగైనయ్. ఇపుడు 3 గంటలే రైతులకు కరెంటు చాలని రేవంత్‌రెడ్డి చెప్పడం సరికాదు. 3 గంటలతో దొయ్య కూడా పారదు. ఇతర పనులు వదిలేసి రైతులు పొలాల కాడనే ఉండాల్సి వస్తది. అన్ని పనులు వదిలేసుకోవాల్సిందె. అందుకే కేసీఆర్ అమలు చేస్తున్న 24 గంటల కరెంటే ఉండాలి. అందుకే కేసీఆర్‌కు రైతులు అండగా నిలవాలె.

**- ఇటుకాల పాపారావు, రైతు, వసంతాపూర్, శాయంపేట.**

## కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగం



శాయంపేట, నవంబర్ 27 : కేసీఆర్ పాలన రైతులకు స్వర్ణయుగమని చెప్పాలి. నీళ్లు పుష్కలంగా ఉన్నయి. నేను వరి, పత్తి పంట వేసిన. వరి పంట చేతికొచ్చింది. నాలుగు రోజులైతే కోసుడే. నీళ్లు, కరెంట్‌తో ఇదంతా సాధ్యమైంది. రాత్రి పూట నేను పొలం కాడికి పోవుడే లేదు. అవసరం ఉన్నప్పుడు నీళ్లు పెట్టుకుంటున్న. కోట్లాది రైతుల కష్టాలు తెలిసింది కేసీఆర్‌కే. అంతకు ముందు కరువు, కాటకాలతో రైతులు నష్టాలను అనుభవించిండ్లు. నీళ్లు లేక పొలాలు బీటలు వారినయి. మిషన్ కాకతీయతో భూగర్భ జలాలు పెరిగి బావుల్లో పుష్కలంగా నీళ్లుంటున్నయ్. గతంలో బావులు, బోర్లు ఎండి పోయి సాగు కష్టమైంది. అందుకే మళ్లీ కేసీఆర్ రావాలి. రైతులకు మేలు చేయాలి.

**- కోగిల తిరుపతి, రైతు, శాయంపేట.**



## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక



కండువా కప్పి ఆహ్వానిస్తున్న గండ్ర గౌతంరెడ్డి

గణపురం, నవంబర్ 27 : కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మరుపట్ల రాజు, గాంధీనగర్ 2, 10వ వార్డు మెంబర్లు గుంటి లలితాశంకర్, మరుపట్ల స్వరూపాబాబు, సీనియర్ నాయకులు మరుపట్ల కుమార్, అమృతాశ్రీనివాస్, వెంపటి సురేందర్, మంకు ప్రణయ్‌తో పాటు 50 మంది సోమవారం బీఆర్ఎస్‌లో చేరగా, రాష్ట్ర యూత్ నాయకుడు గండ్ర గౌతంరెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర గెలుపు కోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో పోలుసాని లక్ష్మీ నరసింహారావు, పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మోతె కరుణాకర్‌రెడ్డి, మామిడి రమేశ్, మారగాని సరస్వతి శ్రీనివాస్, రవి, అశోక్, కృష్ణంరాజు, శేఖర్, రమణ, భిక్షపతి, సురేశ్, భద్రయ్య, సత్యనారాయణ, కిరణ్, ప్రభాస్, రవి, వేణు, సాగర్, కిరణ్, రాజు, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**పత్తిపాకలో..**



పార్టీ కండువా కప్పుతున్న సర్పంచ్ రాజిరెడ్డి

శాయంపేట : మండలంలోని పత్తిపాకకు చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు పూల సదానందం, గోనె కృష్ణ, పూల శ్రీనివాస్ తదితరులు సోమవారం బీఆర్ఎస్‌లలో చేరగా స్థానిక సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గండ్ర వెంకటరమణారెడ్డిని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చే శారు. కార్యక్రమంలో ప్రవీణ్, శ్యాంసుందర్‌రెడ్డి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.1.88 లక్షల నగదు సీజ్

శాయంపేట, నవంబర్ 27 : మండలంలోని మాందారిపేట జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి పోలీసుల తనిఖీల్లో ఎలాంటి ఆదారాలు లేకుండా తరలిస్తున్న రూ. 1.88 లక్షల నగదు దొరకగా, సీజ్ చేశారు. పోలీసుల కథనం మేరకు స్థానిక సీఐ మల్లేశ్, ఎస్సై దేవేందర్ ఆర్మీ బలగాలతో వాహన తనిఖీలు చేపట్టారు. ములుగు జిల్లా మల్లంపల్లికి చెందిన సేల్స్ ఏజెంట్ చీకటి హేమంత్ గూడ్స్ వాహనంలో పరకాల వైపు నుంచి మల్లంపల్లికి వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు. అతని వద్ద ఆదారాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.1.88 లక్షలు దొరికాయి. దీంతో నగదును సీజ్ చేసి భూపాలపల్లి రిటర్నింగ్ అధికారికి అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

### ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి



చిట్యాల : పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

చిట్యాల, నవంబర్ 27 : ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని డీఎస్పీ రాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాల పరిధిలో విధులు నిర్వర్తించేందుకు వచ్చిన సీఆర్పీఎఫ్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలో వారితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ఓటర్లకు అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సీఐ వేణుచందర్, ఎస్సైలు జంగిలి రమేశ్, శ్రీధర్, సుధాకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు**

శాయంపేట : ఎన్నికల వేళ గ్రామాల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై దేవేందర్ అన్నారు. మండలంలోని గోవిందాపూర్, మాందారిపేట, సూరంపేట, గట్ల కనపర్తి గ్రామాల్లో సాయుధ బలగాలతో సోమవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రలోభాలకు లొంగొద్దని, స్వేచ్ఛగా ఓటేయాలని పిలుపునిచ్చారు.

# న్యాయవాదుల మద్దతు బీఆర్ఎస్‌కే..

- **కారు గుర్తుకు ఓటేసి పార్టీని గెలిపిస్తాం**
- **జిల్లాలకు కోర్టులు తెచ్చిన ఘనత కేసీఆర్‌దే..**
- **గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిది**
- **బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, బీఆర్ఎస్ లీగల్ సెల్ అధ్యక్షుడు రాకేశ్**



బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర, బస్వరాజు సారయ్యను కలిసి మద్దతు తెలుపుతున్న జిల్లాలోని న్యాయవాదులు

కృష్ణకాలనీ, నవంబర్ 27 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని న్యాయవాదులమంతా ఏకమై బీఆర్ఎస్‌కు సంపూర్ణ మద్దతునిస్తున్నామని, ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎదులాపురం శ్రీనివాస్, బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రేగుల రాకేశ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సీనియర్, జూనియర్ న్యాయస్థానాల భవన సముదాయం ముందు జిల్లాలోని న్యాయవాదులు బీఆర్ఎస్‌కు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం అనంతరం ప్రభుత్వం రాష్ట్రంలో 33 జిల్లాలు ఏర్పాటు చేయడంతో 33 జ్యుడీషియల్ కోర్టులు ఏర్పడ్డాయని, తద్వారా న్యాయవాదులకు ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. గతంలో న్యాయవాదులు, కక్షిదారులు కోర్టు పనులకు పరకాల, హనుమకొండకు వెళ్లాల్సి వచ్చేదన్నారు. బీఆర్ఎస్ పాలనలోనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు, ప్రిన్సిపల్ జూనియర్ సబ్‌కోర్టులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్, ఎస్పీ, జిల్లా కోర్టు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు ఏర్పాటై ప్రజలకు ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు. సీఎం కేసీఆర్ విజనున్న నాయకుడని, అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లాగా ముందుకు తీసుకుపోతున్నారన్నారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకున్నాడన్నారు. జిల్లా ప్రజలతో పాటు న్యాయ వాదులకు ఎంతో ఉపయోగపడే పనులు చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటువేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ లీగల్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడిపెల్లి రజినీకాంత్, బార్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు పులి వసుంధర్, కోశాధికారి వెంకటస్వామి, ప్రముఖ న్యాయవాదులు విష్ణువర్ధన్‌రావు, శ్రీనివాసరావు, రఫి, లతీఫ్, సురేందర్, నరేందర్, కాళిదాస్, వేశాల రవీందర్, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వారు అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి, ఎమ్మెల్సీ, ఎన్నికల ఇన్‌చార్జి బస్వరాజు సారయ్యను మర్యాదపూర్వకంగా కలిసి తమ మద్దతును ప్రకటించారు.

# ఇంటింటికీ వెళ్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ..

- **బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం**
- **గండ్రను గెలిపించాలని వినతి**

కృష్ణకాలనీ, నవంబర్ 27: ఈనెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్ ఆధ్వర్యంలో భూపాలపల్లిలో నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీలోని 1వ వార్డు గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లిలో చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి, 8, 27 వార్డుల్లోని జవహర్ నగర్, హైటెక్, జయశంకర్, రెవెన్యూకాలనీల్లో ఫ్లోర్ లీడర్ గండ్ర హరీశ్ రెడ్డి, 8వ వార్డు కౌన్సిలర్ నూనె రాజు, 2వ వార్డు ఫక్కీరుగడ్డ, 11, 12, 13, 14 వార్డుల్లోని వేశాలపల్లి, పెద్దకుంటపల్లి, కాశీంపల్లి, జంగేడులో వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, స్థానిక కౌన్సిలర్లు ఆకుదారి మమతారాయమల్లు, బానోత్ రజితాజుమ్ములాల్, మంగళపెల్లి తిరుపతి, ధార పూలమ్మాపోషయ్య, కో ఆప్షన్ మెంబర్ దొంగల ఐలయ్య, 3, 4, 18, 19, 20, 21, 23, 24, 25, 30 వార్డుల్లోని సీఆర్‌నగర్, రాజీవ్‌నగర్‌కాలనీ, గాంధీనగర్, ఎల్‌బీనగర్, రెడ్డికాలనీ, బానోత్‌వాడ, శాంతినగర్, కారల్‌మార్క్స్ కాలనీల్లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్, స్థానిక కౌన్సిలర్లు పిల్లలమర్రి శారదా నారాయణ, నాగుల శిరీషాదేవేందర్‌రెడ్డి, జక్కం రవి కుమార్, మాడ కమలాలక్ష్మారెడ్డి, మేకల రజితామల్లేశ్, శిరుప అనిల్, సజ్జనపు స్వామి, భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్ రెడ్డి, ఇన్‌చార్జిలు గుమ్మడి భాగ్యలక్ష్మి, బుర్ర రాజు, రడపాక రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేశారు. 5, 6 వార్డుల్లోని యాదవకాలనీ, కృష్ణకాలనీల్లో ఇన్‌చార్జి పైడిపెల్లి రమేశ్, 6 వార్డు కౌన్సిలర్ ఎడ్ల మౌనికా శ్రీనివాస్, 15, 26, 28 వార్డుల్లోని కాకతీయకాలనీ, ఇందిరానగర్, ఎండీ క్వార్టర్స్‌లో కౌన్సిలర్ పానుగంటి హారికా శ్రీనివాస్, ఇన్‌చార్జిలు బండారి రవి, బీబీ చారి ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో ఇర్ఫాన్, రాజిరెడ్డి, వెంకన్న, చిరంజీవి యాదవ్, గుమ్మడి ప్రదీప్, బాబర్ పాషా, కవ్వంపెల్లి శేఖర్, శ్యామ్, మధూకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పట్టణంలో..**

భూపాలపల్లి రూరల్ : భూపాలపల్లి మున్సిపాలిటీలోని 9, 10, 16, 17, 22, 29వ వార్డుల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపును కోరుతూ నాయకులు సోమవారం ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ ముంజంపెల్లి మురళీధర్, చుక్క బాలరాజుగౌడ్, అల్లూరి కుమార్, కట్కోజుల రాజు, పందిల్ల రమేశ్, బుర్ర సదానందం, గోగుల శ్రీనివాస్‌రెడ్డి, దాసరి బ్రహ్మారెడ్డి, కట్ట నరసింహాచారి, జనగాం రాజు తదితరులు పాల్గొన్నారు.

**మొగుళ్లపల్లిలో..**

మొగుళ్లపల్లి : మండలంలో సోమవారం బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో యార సుజాత, జోరుక సదయ్య, సంపెల్లి నర్సింగరావు, తిరుపతిరావు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

**రేగొండలో..**

రేగొండ : మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపును కోరుతూ సోమవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మోడెం ఉమేశ్‌గౌడ్, మైస భిక్షపతి, సురేశ్, శ్రీకాంత్, కిషన్, రాజేందర్, రవీందర్, విద్యాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గణపురంలో..**

గణపురం : బీఆర్ఎస్‌తోనే నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని పార్టీ రాష్ట్ర యూత్ నాయకురాలు గండ్ర వైశాలిరెడ్డి, గండ్ర ప్రియంకరెడ్డి అన్నారు. సోమవారం వారు భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి గెలుపు కోరుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో కరుణాకర్‌రెడ్డి, దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**ఆరెపల్లిలో..**

శాయంపేట : మండలంలోని ఆరెపల్లిలో సర్పంచ్ దుంపల శ్రీలతామహేందర్‌రెడ్డి, పార్టీ గ్రామాధ్యక్షుడు అంబరకొండ రాజేశ్వర్‌రావు, నాయకులు సోమవారం ఇంటింటికి తిరుగుతూ భూపాలపల్లి అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మ్యానిఫేస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఎడ్డె రవీందర్, వడాల లక్ష్మారెడ్డి, గుండారపు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కృష్ణకాలనీ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



శాయంపేట : ప్రచారం చేస్తున్న నాయకులు



గణపురం : గండ్ర వైశాలి ప్రచారం